హైదరాబాదు టెలిఫోన్స్ టెలిఫోను నంబర మార్పు

డిస్ట్రిక్ట్ మేనేజర్ టెలిఫోన్స్ కార్యాలయపు టెలిఫోన్ ఎంక్వయిరీ నెంబరు 45678ను, తేదీ 10-2-76 నుండి 30103 కు మార్చబడుచున్నది.

వివాహములకు—శుభకార్యములకు—సరసమైన ధరలకు సందర్శించండి

సోచంపల్లి

సిల్క్స్ అండ్ శారీస్

న్యూ మార్కెటింగ్ కాంప్లెక్స్, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్-1, ఫోన్: 53374

మా వద్ద పోచంపల్లి, బనారస్, కంచిపురం చీరలు మరియు పావడాలు, ధర్మవరం, ఆరణి, గద్వాల్, నారాయణపేట, కాశ్మీర్ ప్రింట్స్, చినాన్, షిఫాన్, జార్జెట్ ఎంబ్రాయిడరీ, యిష్టానుసారం నిత్యావసరాలలో నూలుచీరలు మరియు మిల్లు చీరలు దోపతులు.—చెల్లాలు, మ్యాచింగ్ బ్లౌజు పీసులు లభించును.

గుడ్డిమ్యూజిక్

బిన్నీ బటలు కొనండి

మరియు జీవితాంత డిస్కౌంటుగల టోకెన్ పొందండి

రు.125/- విలువగల

5% జీవితాంత డిస్కౌంట్ టోకెను పొందండి

మీకు సచ్చిపతీరే ఉల్లాసాన్ని కల్గించే సదుపాయం!

మేలైన నాణ్యతగల బిన్నీ బట్టలు మీకు ఉల్లాసాన్ని కల్గించే డిస్కౌంట్‌లో లభిస్తాయి. ఒక వేళ మీరు రు. 125/- విలువగల బట్టలు కొన్నట్లైతే 5% డిస్కౌంట్‌గల జీవిత టోకెను ఇవ్వబడును. ఈ టోకెనును చూపించిన మీదట మా షోరూములో జీవితాంతము మీరు చేసే కొనుగోళ్ళపై 5% డిస్కౌంట్ ఇవ్బబడును

వివరాలకు మిల్స్ షోరూముకు సంప్రదించండి.

అశోకా బిన్నీ టైక్స్‌టైల్స్ షో రూము

ఇమీర్ బాగ్, లేడీ హైదరీక్లబ్బు ఎదుట, హైదరాబాదు. ఫోను. 36084

క్రొత్తగావచ్చినవి. సూటింగ్, షర్టింగ్, కెస్ మెంట్, చీరెలు, మొ॥

కర్నాటక రాష్ట్రం లాటరీ

మే నెల 4-3-1976

రు.4,50,000లు విలువచేసే 5646 ఆశ్చర్యకరమైన నగదు బహుమతులు

2 ప్రథమ బహుమతులు రు.1,00,000 4 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.2,000

2 ద్వితీయ బహుమతులు రు.10,000 4 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.1,000

2 తృతీయ బహుమతులు రు.5,000 4 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.800

14 చతుర్థ బహుమతులు రు.1,000 28 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.200

78 వ డ్రా బహుమతిని గెలుచుకున్న టిక్కెట్లకు ముందు, వెనుకగల అన్ని నెంబర్లకు కన్సోలేషన్ బహుమతులు

42 పంచమ బహుమతులు రు.500 84 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.80

420 షష్ఠ బహుమతులు రు.100 840 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.20

1400 సప్తమ బహుమతులు రు.50 2800 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు.10

మైసూర్ పేపర్ అండ్ లిమిటెడ్ బెంగుళూరు-560052

ఈవారం గ్రహబలం

8-2-76 నుండి 14-2-76 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ. 1-9-1113/20 దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి

కేతువు మేషంలో, కుజుడు వృషభంలో శని కర్కాటకంలో, రాహువు తులలో, శుక్రుడు, 14 వరకు ధనుస్సులో, బుధుడు, 13 వరకు రవి, 14నుండి శుక్రుడు మకరంలో, రవి, 13 నుండి కుంభంలో, గురుడు మీనంలో, చంద్రుడు, మేష, వృషభ మిథున కర్కాటకాల్లో,

మేషం

(అశ్వని, భరణి కృత్తిక 1: ఏప్రిల్ 15 నే 14 మధ్య పుట్టిన వారికి):—

పరిస్థితులు మీకు అన్ని విధాలా అభివృద్ధి పరిచి పెట్టేవిగానే ఉంటాయి. మీ ఆర్థిక స్థితి గతంలో కంటె ఎంతో మెరుగు అవుతుంది. మీ వాక్కులను తీర్చి వేయగల్గుతారు కాక కొంతడబ్బును పొదుపు భవిష్యత్తు అవసరాలకోసం నిలువ చేసుకొనే వీలు కూడా ఉన్నది ఉద్యోగాలలో ఉన్నవారు తమ తెలివి నేర్పులను ప్రదర్శించి పై అధికారుల మెప్పును పొందగల్గుతారు ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు కూడా విజయవంతం అవుతాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. గురు శుక్రవారాలలో శుభవార్త లేదైనా అందవచ్చు.

వృషభం

(కృత్తిక 2.3.4 రోహిణి మృగశిర 1.2 మే 15 జూన్ 14 మధ్య పుట్టినవారికి)

ఈ వారం గడచిన వారం కంటేచాలా మెరుగైనదిగా కానవస్తుంది ఇంత కాలము ఎదురౌతున్న చిక్కులు క్రమంగా ఈ వారాంతంలోగా తొలగి పోతాయి. వృత్తి వ్యాపారాలలో త్వరితమైన అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది. ప్రయాణాలు కొంత శ్రమ కలించిన చివరకు లాభదాయకమే అవుతాయి. ఉద్యోగాలలో త్వరలో మంచిహోదాలు రాగలసూచనలు కానవస్తాయి. ఈ వారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉండటం వల్ల ఇబ్బందులు తొలగిపోతాయి.

మిథునం

(మృగశిర 3.4. ఆర్ద్ర పునర్వసు 1.2.3. జూన్ 15-జూలై 14 మధ్య పుట్టిన వారికి)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెటుకున్న గురుశుక్ర వారాలలో నిర్వర్తించే ప్రయత్నం చేయడంవుంచిది మిగతాదినాలు మీ కంతగా అనుకూలించక పోవచ్చు. అయితే మీ ఆర్థిక పరిస్థితి సాధారణంగా మీకు సంతృప్తికరంగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా చేతికి డబ్బు అందక ఇబ్బంది పడడం మాత్రం ఉండదు. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పైఅధికారులవల్ల మాట రాకుండా తగుమందు జాగ్రత్తలతోవ్యవహరించాల్సి ఉంటుంది.

కర్కాటకం

పునర్వసు 4. పుష్యమి ఆశ్లేష జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

ఏవిషయంలోనూ తొందరపాటు పనికి రాదు కొన్ని పరిస్థితులు మీకు అసౌకర్యంగా కనిపించినంత మాత్రాన అస్తమించటం మీకేవిజయం కలుగుతుందని భావించే మోసపోవాల్సి వస్తుంది. ఏవిషయాన్నైనా గురించి తీవ్రంగా ఆలోచించడం కూడా మంచిదికాదు సాధ్యమైనంత వరకు అనవసర కార్యక్రమాలను వాయిదావేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకొనడానికై ఇంటి పట్ల విశ్రాంతి తీసుకొనే ప్రయత్నం చేయడం మంచిది. ప్రయాణాలు చేసే పక్షము జేబుదొంగలవల్ల అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. డబ్బును చాలా పొదుపుగా వాడుకొనవలసి యుంటుంది.

సింహం

(మఘ. పుబ్బ. ఉత్తర 1 ఆగస్టు 15 సెప్టెంబర్ 14 మధ్య పుట్టినవారికి)

మీకు ఇతరులనుండి రావలసిన డబ్బును రాబట్టుకోడానికి కొంతప్రయత్నం అవుతుంది. మీకు అప్పుఇచ్చిన వారివల్ల కూడా మీకు కొద్దిగా ఇబ్బంది కలిగే సూచనలున్నాయి. సౌర్యమైనంతవరకూ చిన్నవివరంపట్ల జాగ్రత్త చెందకుండా మాటనేర్పరితనంతో సమస్యలను తాత్కాలికంగా పరిష్కరించుకొనే ప్రయత్నము చేయడం అవసరం ఈ వారమంతాసమస్యల ఒత్తిడివల్ల మీకు విశ్రాంతి కొరత ఏర్పడుతుంది. ఈదృష్ట్యా మీరు వీలైనపుడల్లా మీ శరీరానికి తగు విశ్రాంతినిచ్చే ప్రయత్నం చేయడం అవసరం.

కన్య

(ఉత్తర 2.3.4. హస్త. చిత్త 1.2పెట్టెం బరు 15 అక్టోబరు14మధ్య పుట్టినవారికి)

మొదట్లో పరిస్థితులు కొంత వ్యతిరేకంగా ఉన్నట్లు కనిపించినా క్రమక్రమంగా మీకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధిస్తూ ముందుకుపోగల అవకాశాలు ఏర్పడతాయి. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా సంతృప్తికరంగానే ఉంటుంది. అంతేకాక గురు శుక్రవారాలలో మీ చేతికి ఏదో రీతిగా అదిక మైన మొత్తాలలో డబ్బు అందడం వల్ల మీ విలువలు వృద్ధి చెందుతాయి. మీ కుటుంబసభ్యులకు వ్యక్తుల కైతే విలువైన వస్తువులను కొనుగోలు చేయగల్గుతారు. ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారుల అభిమానాన్ని చూరగొంటారు.

తుల

(చిత్త 3.4. స్వాతి. విశాఖ 1.2.3 అక్టోబర్ 15 నవంబరు 14మధ్య పుట్టినవారికి)

అది, శనివారాలు మాత్రమే మీకుఅనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయగల్గుతాయి. ఈ సమయంలో మీ తమ మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయిన విజయవంతం కాగల్గుతాయి. అయితే మిగతా ఏ విషయంలోనూ హామీలు చేయడానికై ప్రయత్నించడం మంచిది కాదు మీ చేతిలోనివాటన్నీ తప్పిపోగా పరిస్థితులు మారిపోతాయి. ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా సంతృప్తి కరంగానే ఉంటుంది. అయితే ఖర్చులు హెచ్చుగా ఉండటం వల్ల ఏ మాత్రమూ నిలువ చేసుకొనే అవకాశం ఉండక పోవచ్చు.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ. జ్యేష్ఠ నవంబర్ 15 డిసెంబర్ 14 మధ్య పుట్టిన వారికి)

క్రమక్రమంగా తగ్గ ఫలితం లభిస్తుంది ఏ విషయంలో మీరు ప్రస్తుతం ఇతరులపై ఆధారపడి ప్రయోజనం ఉండదు మీకు తప్పక సహాయ పడతారని మీరు తలంచిన వ్యక్తులు సరైన సమయంలో మీకు అందుబాటులో లేకుండాపోతారు. సోమ మంగళవారాలలో మీ చేతికి కొంతడబ్బు అందుతుంది కాని అప్పులు చాలహెచ్చుగా ఉండడంవల్ల వారాంతంలో కొంత ఇబ్బంది కలుగుతుంది. అందువల్ల బేంకులో ఉన్న డబ్బును చాల పొదుపుగా వాడుకోడం అవసరం ప్రయాణాలు కొంత శ్రమ కలిగించిన సత్ఫలితాలన్ని ఇస్తాయి.

ధనుస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 డిసెంబరు 15 జనవరి 13 మధ్యపుట్టిన వారికి)

బుధ గురువారాలు మీకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి ఈ సమయంలో మీరు తలపెటుకున్న పనులదాలాభాగం విజయవంతం కాగల్గుతాయి. ఉన్నత స్థాయిల వ్యక్తుల సహాయం లభించదేమోనన్న అనుమానం మొదట కలిగినా మరల తల

(మిగిలా 6వ పేజీలో)

పస్ట్ ప్రైజ్

హైదరాబాద్ నుండి బస్ అప్పుడే వచ్చింది. ఎక్కే జనం దిగే వాళ్ళను దిగనివ్వకుండా బస్ మీదకు నవార్ చేస్తున్నారు. ఇంతలో కండక్టర్ కల్పించుకొని యిలా ఎగబడితే ఎవ్వరివి బస్ ఎక్కించుకోను అని అరవగానే దిగే వారికి కొంత సందు ఏర్పరచారు. బస్ నుండి ఒక యువకుడు చేతిలో సూట్‌కేస్‌తో జనాన్ని తిట్టుకుంటూ, బట్టలు సరిచేసుకుంటూ దిగాడు.

కూలీకోసం చుట్టూ చూస్తున్నాడు. నేను కేనా బాబుగారు అన్న మాటలు వినబడి వెనక్కుతిరిగి చూశాడు. పన్నెండేళ్ల కుర్రాడొకడు చేరిగిన బట్టలతో నిలబడి దీనంగా తన వేపు చూస్తున్నాడు. సూట్ కేస్ ఆకుర్రాడి చేతులో పడేసి ముందుకు నడవాడా యువకుడు

త్రోవలో అన్ని రాష్ట్రాల లాటరీ టిక్కట్లు అమ్మే దుకాణంముందు ఆగి చూస్తున్నాడు ఆ కుర్రాడు. లాటరీ టిక్కట్లను చూస్తుంటే ఆ కుర్రాడి మనసులో ఎన్నో ఆలోచనలు రేగాయి. వాడు కూలీ కుర్రాడైనా వాడి పేరు రాజా. రాజాకు రాజుకావాలని లేక పోయినా తోటిపిల్లల్లాగా స్కూలుకువెళ్ళి బాగా చదువుకొని, మంచి ఉద్యోగం చేయాలనివుంది. కాని తాగుబోతు తండ్రి తనను చదివించడు సరిగదా రోజూవచ్చే డబ్బుల్ని సాయంత్రం చేతుల్లోపోయందే వదలడు.

ఏరా యిందాకట్నుంచి అరుస్తున్నాను వినబడడంలేదా! మెనకనే వస్తున్నావుగదా అని వెళుతుంటే సూట్ కేస్ తో సహా చెక్కేద్దామనుకుంటున్నావా! నడు, నడు అని వినబడేసరికి రాజాకు అప్పుడు జ్ఞాపకం వచ్చింది, తాను లాటరీల దుకాణం ముందు నిలబడినట్లు ఏలాగైనా ఒక టిక్కట్ కొనాలని తీర్మానించుకొని ఆ యువకుని వెంట నడిచాడు.

అరోజే లాటరీ రిజల్ట్. ఊరా చిరిగిన జేబులోవున్న లాటరీ టిక్కట్‌ను మరోసారి చూసుకొని భద్రంగా మళ్ళీ జేబులో దాచుకున్నాడు. ఎన్నో రోజులుగా తండ్రికి తెలియకుండా దాచిన డబ్బుతో లభించిన రంగురంగుల రాఫిల్ టిక్కట్ అది. అది అతను కలగన్న జీవితానికి నాంది. అశించే గగన కుసుమానికి రంగురంగుల విత్తైన.

రాజా పేపర్ దుకాణానికి వచ్చే వరికి చుట్టు ప్రక్కల ఎంతో మంది జనం పేపర్లో తమ నంబర్‌కోసం వెదుకుతున్నారు. ఎక్కడచూసినా గుంపులు గుంపులుగా జనంఉన్నారు. రాజాకు తన నంబర్ చూడమని ఎవరి నడగాలో తెలియదు. చుట్టూ ఓసారి పరికించిచూసాడు.

దూరంగా ఒక బోట ఒకతను పేపర్ చూస్తున్నాడు. అతడు రాజా దృష్టినాకర్షించాడు. రాజా అతని వేపునడిచాడు. లాటరీటిక్కట్ జేబు నుండి తీసి పేపర్ చూస్తున్నతని మొఖంలోకిచూశాడు. అతనెవరో కాదు. ఒకనాడు అతని సూట్ కేస్‌నే మోసుకొని పోతూ లాటరీల దుకాణంముందు ఆగితే తిట్టిన యువకుడు. ఆ యువకుడివద్దకూడా బోలెడు టిక్కట్లున్నాయి. నంబర్లు కలియక చిరాకుపడుతూ రాజా చేతిలోని టిక్కట్ చూశాడు. రాజా ఆ యువకునివేపు ఆశగా చూసాడు.

వెధవ కూలీవాడుకూడా లాటరీ టిక్కట్లు కొంటున్నాడు అని గొణుగుతూ రాజా చేతిలోని టిక్కట్ తీసుకొని నంబర్ చూశాడు. రాజా టిక్కట్‌కు పస్ట్ ప్రైజ్ అక్షరాలతో రావడం అతని కెంతో ఆశ్చర్యం వేసింది.

కాపేపు నంబర్లుచూస్తున్నట్లు

(మిగిలా 5వ పేజీలో)

ప్రకటన

ఇందుమూలంగా సమస్త జనులకు తెలియపరచటము ఇదికదా. నాక్లయింట్ హైదరాబాద్, గోషామహాల్ కాపురస్థులు శ్రీ అందెనర్సయ్య కుమారుడు శ్రీ తందె బాలరాజ్‌గారు హైదరాబాద్, ఆం. ప్ర. ఎర్రమంజిల్‌వద్ద పద్మావతినగర్‌లోగల గృహము మరియు దానికి తగిలియున్న ఖాళీస్థలము. మునిసిపల్ నం.6-3-602/7 రకోటా 404 తదరపు గజములుగల ఆస్తిని హైదరాబాద్ విద్యానగర్ నివాసస్థులు శ్రీ యస్. ఆగన్న కుమారుడు. శ్రీ యస్. నంగమేశ్వర్‌గారి నుండి కొనుటకు నిశ్చయించుకొని బయానా చెల్లించనైనది.

కావున సదరు ఆస్తికి ఎవరికైనా ఏ విధమైన హక్కు, అధికారము, ఆక్షేపణయున్న యెడల తమ వద్దయున్న దస్తావేజులతో తేదీ దిగువ తెలిపిన నాఅడ్రస్‌కు ప్రకటన తేదీనుండి పదిరోజులలో వచ్చి సంప్రదించగలరు. ప్రకటన గడువు తర్వాత ఎవరినుండి ఎట్టి ఆక్షేపణలు చెల్లనేరవు. తదుపరి నాక్లయింట్ పేర విక్రయ దస్తావేజు పూర్తి చేయించుకోబడును.

కె. సత్యనారాయణ
బి. కాం. ఎల్. ఎల్. బి.
అడ్వకేట్.
ఇంటి నెం. 14.6.354. చుడిబజార్,
హైదరాబాద్-500012.
ఫోను నం. 51081

(R-5849)

Phone:- 62986
JAGRUTI ROLLING SHUTTERS
1-7-152/2, BAKARAM, HYD-48

దీర్ఘరోగులకు ఉత్తమవైద్యం

హస్త ప్రయోగం అంగం చిన్నది, అకాల కాలమందు అసంతృప్తి, ఉత్సాహము నపుంసకత్వము హెర్నియా దయచేయబడును. పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. పరిటీజం (బుద్ధి) మాత్ర వ్యాధులు అపరేషన్ లేకుండా తగ్గుతాయి. డా॥ శేఖర్: ఫోన్:551. మార్కెట్‌గుడి పక్క తెనాలి బ్రాంచి 9.వి. కాజీ స్ట్రీట్ హైదరాబాద్-17

సంతోషకరమైన వైవాహిక జీవితానికి

పురుషులు, విశేష అనుభవం గల డాక్టర్ వాసే (సెక్సాలజిస్ట్) సంప్రదించండి. శీఘ్ర నివారణకు ఎలక్ట్రిక్ మిషను ద్వారా చికిత్స చేయబడును. సంప్రదింపు వేళలు: ఉదయం 8 నుండి 1 గంట. సాయంత్రం 4 నుండి 8 గంటలు. డిస్పెన్సరీ అదివారాలు కూడా తెరచివుంచబడును.

వాసే డిస్పెన్సరీ
దివాన్‌దేవడి, సిండికేట్ బ్యాంకు దగ్గర హైదరాబాదు-2

(Khan & Sons)

ఉచితం!

అద్భుతమైన 12 బహుమతులు!

ఎగ్జిబిషన్‌లో గోషామహాల్ గేటువద్ద గల మా స్టాలులో

ప్రతి 100 గ్రా. ప్యాకెట్

లాసా టీ
లంసా టీ

కొనుగోలుపై వింత బహుమతులు!

ఫిబ్రవరి వచ్చింది!

"రైల్ కార్నివల్"కు విచ్చేయండి

దక్షిణ మధ్య రైల్వే మహిళా విభాగం వారు సంవత్సరానికొకసారి సమర్పించే

"రైల్ కార్నివల్"

(పిల్లల్ల సహాయార్థం)

సికింద్రాబాదు, సరోజినీదేవి రోడ్‌లోని రైల్ నిలయంలో

1976 ఫిబ్రవరి 14 మరియు 15వ తేదీలలో

కార్నివల్ వేళలు:— మధ్యాహ్నం 2.00 నుండి రాత్రి 10.00 గంటలవరకు

బొమ్మ రైలు, టి. వి. షోస్, టి. వి. తంబోలా, జంతు స్వారీ, కార్టూన్ ప్రదర్శనలు, రేస్ లిట్, స్కిల్ గేమ్స్, లక్కీ డిప్‌లు, ఈల్స్ గ్యాలరీ మరియు డైరీ బర్గర్స్.

కొనుగోలుదార్ల గైడ్:—

యు. పి. నుండి చిన్నంట్ పాటరీలు,
విరోజాబాద్ నుండి గ్లాసు సామాగ్రి,
మొరాదాబాదు నుండి కంచు సామాగ్రి,
బుర్దామెగల్‌వాస్‌లు, మరియు ల్యాంపులు.
ఇంకా భారత దేశపు ఇతర ప్రాంతాల నుండి ఇతర క్యూరియోలు.
అంతా ప్రత్యేకమైనవి, అపురూపమైన రకాలు!

వినోదానికి ఉల్లాసానికి

అందరూ విచ్చేయండి!

రెండు రోజులకు రైలు నిలయంకు బస్సులు ఏర్పాటు చేయబడినవి.

చమనాలా సహాయ నిధికి

విరివిగా విరాళాలిచ్చి

బాధిత కుటుంబాల

పునరావాసంలో తోడ్పడండి

(విరాళాలకు ఆదాయంపన్ను రియాయతీ ఉంటుంది)

మీ విరాళాలను క్రాస్‌డు చెక్ ద్వారా

వీరికి పంపండి

శ్రీ యస్.యస్. ఆచార్య, జాయింట్ సెక్రటరీ,

మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ అండ్ మైన్స్
ఉద్యోగ భవన్, న్యూఢిల్లీ

(బీహార్ ముఖ్యమంత్రి, ఉక్కుగనుల కేంద్రమంత్రి సంయుక్తంగా జారీ చేసిన విజ్ఞప్తి)

davp-75/609

మీ అభిమాన పాత్రమైనవి అన్ని పట్టణాల్లో లభిస్తాయి

ENJOY FRESH FLAVOUR
Jim Cola Gold-Star
తాగండి
జిమ్‌కోలా గోల్డ్‌స్టార్

RAOJI'S FAMOUS INDUSTRIE SARANGPUR NIZAMABAD-A P

కాకతీయులు వీరశైవులు

(శివపేజీ తరువాయి)

టూనశ్యకము. ఉదహారార్థము "హొన్నాజి"అనే ఒక పల్లెపేరు తీసుకుందాము. అప్పటిబిజ్జళరాజు మఱిలి చేసినపుడు బసవేశ్వరులవారు అప్పటికి వెళ్ళి హరళయ్య మధుపయ్యలను వ్యతిరేకముగా జరిగిన అన్యాయమైన శిక్షను మన్నించామని రాజును కోరెను. ఎట్లనగా "నీయొక్క పుత్రుడు ఉద్భంగిద్దుపాకెగాని పుత్రికను బసవాసియందు చదువుకునే సమయమందు పరస్పరం ప్రేమించుకొని లింగవంతధర్మము స్వీకరించి వివాహము చేసుకొనెనుగదా- ఈ హరళయ్య మధుపయ్యలను గూడ మన్నించి శిక్షను రద్దుపరచామని బసవేశ్వరులు షడుపగా బిజ్జలుడు కోపగించి తన సామ్రాజ్యమును వదలమని దేశబహిష్కరణ చేసెను"నన్న సామ్రాజ్యదిలి హొక్కదేవినగొండు ఆజ్ఞ ఇదే" అకారణముచేత ఈ గ్రామాన్ని "హొన్నాజి"అనే పేరుంచ్చిరని. ఈ విషయము అప్పటి ఎతువుల కాపరులకుగూడతెలుసు. ఇట్లుండగరణీపండితునిబిజ్జళరాయచరిత్రముఅనేగ్రంథము బి.ఎ. క్లాసుకు పాఠ్యపుస్తకముగ ఏర్పరచిరి. విద్యారణ్య అనేఆతడు 1336 నందు లేనేలేకుండిరి పాడర్ హిరన్ అనునతడు ఒకేఒకకారణము చెప్పెను. అదే శృంగేరి గురువంశావళి. అయితే నవసందేశ పరిశోధన చేసి అనగొంది రాజమహలు లైబ్రరీ నందు సంగమ వంశావళికై ఫియల్ నందు నమోదైన రేవణసిద్ధులే హక్కుబుక్కరాయలకు ప్రేరేపించి వారిచే విద్యానగర సామ్రాజ్యము స్థాపన చేయించెను.

మాధవుడు వ్రాసినా మాధవవిజయమునందు మరియు బుక్క రాయల కోడలు రచించిన మధురవిజయ అనే గ్రంథమునందు విద్యారణ్య అనే పేరులేదు. కాశీవిలాస క్రియాశక్తి మా గురువులు అని చెప్పుకున్నారు. అయితే నినిమా మరియు నవలాప్రచారమందు విద్యారణ్యులే ఈ సామ్రాజ్యము స్థాపకులు అని బంగారము వర్షించినట్లు అబద్ధము సంగతి బయటికి వచ్చినది.

రెండవ లేఖాంశములు 5-1-75 నవసందేశ్ కన్నడ వారపత్రికలోని విషయములు ఈ దిగువ తెలపించనైనది.

కాకతీయులు మొదట "కాకతి" అనే గ్రామస్థులైనందున వీరికి ఈ పేరువచ్చింది. ఈ గ్రామము వెళగాయ్ న. కు 4మైళ్ల దూరనగలదు. కర్నాటకానికి చెందిన వీరనారి కిత్తూరు చెన్నమ్మగారు గూడ ఈ గ్రామము దేశాయి ఇంటికి చెందినదే.

కాకతీయులు గణపతిరాయలకంటె ముందు వారందరు జైనులే. వారు కల్యాణ సామ్రాజ్యానికి సామంతులై యుండిరి. గణపతిదేవరాయల తండ్రి ప్రోలదేవరాయలు అపుడపుడు కార్యార్థము శివశరణులుండే స్థలమైన కల్యాణమునకు వచ్చుచుండెను.

మరియు కల్యాణమునందు అపుడే ప్రారంభమైనలింగవంతధర్మమునందోకనలో తానుకూడ లింగవంతధర్మము స్వీకరించెను.

కల్యాణమునకు వచ్చునపుడు తన వివాసార్థమై త్రిపురాంతక చెరువు గట్టున ఒక వీరభద్రదేవాలయము కట్టించెను.

తన రాజ్యమునందుగల త్రిపురాంతక దేవాలయము పేరుతో త్రిపురాంతకచెరువుఅనిపేరుపెట్టుటగమనార్హము

ప్రోలదేవరాయల కుమారుడైన గణపతి దేవరాయలువారికి శివదేవ ఒడయర్ గారే రాజగురువైయుండెను. గణపతిరాయలు తన రాజధానియైన ఓరుగల్లునందు వీరభద్రస్వామి దేవాలయము కట్టించెను.

పూర్వము హంపినుండి వచ్చిన రామవాంకుడు ఇదే వీరభద్ర దేవాలయములో కూర్చొని వీరభద్ర విజయమనే గ్రంథము రచించి దానిని రాజసభలో చదివి పరవాదులను జయించెను. రేవణసిద్ధులవద్ద సిద్ధధర్మము స్వీకరించి శుద్ధరించివచ్చి కొలనుపాక దేవాలయమునకు ఇదే గణపతి దేవరాయలు వేయి స్తంభాలగల ఒక మంటపము కట్టించెను. అది ఇప్పటికిన్ని చూడనగును.

కల్యాణక్రాంతి విప్లవము జరిగిన అనంతరము కల్యాణ సామ్రాజ్యము సామ్రాజ్యమేపతనమయ్యెను. సామంతులెల్లరుస్వతంత్రరాజులైరి. అందుకేకాకతీయులుగూడ స్వతంత్రులై ఓరుగల్లునందు తమ రాజ్యమును పాలించిరి. గణపతిదేవునికి మగసంతానములేదు. రుద్రాంబ అనే ఆడబిడ్డ ఉండెను. గణపతి దేవరాయలతర్వాతసింహాసనానికి ఎవరురావాలి అనే వివాదము బయలుదేరెను. కొందరు రుద్రాంబ అని పౌహిత్రుని పేర్లు సూచించిరి. అవుడు కాకతీయుల గురువుగారైన శివదేవ ఒడయర్ ముందుకొచ్చి కాకతీయులు లింగవంతులు మరియు లింగవంతధర్మము ప్రకారము స్త్రీలకున్ను ధార్మిక మరియు సామాజిక హక్కులున్నందున రుద్రాంబనే ఉరయువడ్డమువారికి సమాధానముచెప్పిన ఆ ప్రకారము ప్రతాపరుద్ర అనే మగ పేరుతో సింహాసనము ఎక్కెను.

12-11-76తేదీ మూడవలేఖాంశము ఈ క్రింది విధముగామున్నది.

ఇటువంటి సంఘటన ప్రసంగము యొక్క ఇతిహాసమునందు అంతవరకు ఎన్నడును జరగలేదు ప్రతాపరుద్రుని కాలములో రాజ్యము గోదావరితీరమునుండి తుంగభద్రనదీవరకు వ్యాపించిన సామ్రాజ్యమాయెను.

ఈ పాలనయందు ధర్మముతోబాటు శిల్పకళ మొదలగునవి అభివృద్ధి పొందినవి మరియు తురుష్కుల అతిక్రమణలను ఎదుర్కొనుటలో శక్తిని ప్రదర్శించినది.

సంగమ వంశస్థులైన హరిహర బుక్కరాయలు చాలకాలము వరకు సేనాధిపతులుగనుండిరి. లింగవంతధర్మమునుసరించియే కాకతీయ విజయనగర మహారాష్ట్ర సామ్రాజ్యములు తలఎత్తి ముస్లింల ఆక్రమణను నిరోధించినవి. ఈ సామ్రాజ్యమందు వైదికమతము తలఎత్తినందున ఈ సామ్రాజ్యములు గూడ పతనమయ్యెను

కల్యాణ విప్లవమందు బిజ్జలుని చాలుక్య సంబంధీకుడైన జగదేవునిచే సంహరింపబడిన తప్పును శివశరణులైన రుద్రిదనందున ఎక్కడబడితే అక్కడ బిజ్జలుని వారనులు శివశరణులను శిక్షించుటకు ఉద్యమించిరి అందుకే శివశరణులు అందరు కల్యాణమును వీడిపారిపోయిరి ఒక గుంపు "ఉళిలియ" దగ్గరికి వెళ్ళినది రెండవగుంపు శ్రీశైలముయొక్క కదళీవనమునందు గుప్తనివాసము చేయుచుండెను.

రాజగురులైన శివదేవా ఒడయరు అప్పుడప్పుడు శ్రీశైల కదళీవనము వచ్చుటచే ఈశివశరణులగుప్తనివాసమందున్న వారిని సామాట్టుచే నరిదయముచేసినవారికి రక్షణకై అభయప్రదానము చేయించిరి.

కాకతీయరాజులు కల్యాణ విప్లవముయొక్క అన్ని సంగతులు గ్రహించి కదళీవనము జ్యోతిర్లింగ దర్శనమునకు అందరికి అసాధ్యమయినందున ఇప్పటి శ్రీశైల దేవాలయమును వారేకట్టించిరి. ఆ దేవాలయ కంపౌండు గోడమీద అనేక పౌరాణిక చిత్రములు చెక్కించినారు.

శివశరణి అక్కమహాదేవి గుహమందు అవరణలో శరణులకు సంబంధించిన శిలావిగ్రహములను నిర్మింపజేసినారు. మెకంజి దొరగారు తమ సంగ్రహమునందు ఈ గోడమీది చిత్రములు వివరిస్తూ అరటిచెట్టు క్రింద ఒక శివలింగం రెండు చేతులు దాచి నదినమీపములో ఒకనగ్న స్త్రీముందుకు శివలింగాభిముఖంగా పడుగెత్తుచున్నట్లున్న విషయములో తమకు ఏమియు తెలియడం లేదని వ్రాసుకున్నారు.

ఈ చిత్రము అక్కమహాదేవి. చెన్నమల్లి కార్జునుడు అరటిచెట్టుఉన్నందున ఇది కదళీవనము అని చెప్పుటలో సందేహములేదు ఈ సమాచార మంతయు త్రిపురాంతక దేవాలయము-చాకయదానపురము మరియు శ్రీశైల మందున్న శిలాశాసనముల ఆధారము లేనని నున్నట్టము-

సాహిత్య ఆధారమేమనగా ప్రతాపరుద్రీయము-రామవాంక చరితముమరి తర గ్రంథములు.

రామవాంకుడు ఓరుగల్లులో అతనికి జరిగిన సన్మానముతో నడిచిన వాద వివాదముల కారణంగా రచించిన వీరభద్ర విజయముగ్రంథముఆధారములచే కాకతీయ సామ్రాటులు వీరశైవులు అని చెప్పవలసి వచ్చును.

నవ సందేశముయొక్క ఈ భావాలను స్వీకరించి ఇంతవరకు ఎవ్వరు ముందుకు రానందున ఈలేఖాంశములు ఇంతటితో సమాప్తము చేయుచున్నాము"- అనిఎడిటర్ టి.హెచ్.ఎం చంద్రశేఖరశాస్త్రి చిదువామా బల్గారి- కర్నాటక రాష్ట్రం అనివాదాన్ని ముగించారు.

పై విధముగా-కన్నడమాతృకనుండి తెలిగించితిని:.

(శివ పేజీ తరువాయి)

మనోజ్ఞ భావనకు స్థానం కల్పించాడు పాత కావ్యభావము గట్టిగా తుదివి సంక్షుభితం చేశారాయన. ఆకలగల్పిన దానిని తిరిగి తేదుకోవిచ్చి నూత్న శక్తిని దానికి ప్రతిపాదించి ప్రణతి వహించారు. ఆయన కవితారంగంలో ప్రవేశించకపూర్వం నత్తనడకనడచిన తెలుగు కవిత, "కృష్ణశాస్త్రి" అనే సముజ్జ్వల కవితా ప్రవేశంతో నూత్న జవసత్త్వాలు చేకూర్చుకొని, పేలు గుర్రాల బలంతో ముందంజ వేయనారంభించింది. అమేయమైన ఆంధ్ర సాహిత్య చరిత్రలో శ్రీ కృష్ణశాస్త్రి సముపార్జించుకొన్న అతి విశిష్టస్థానం అదీ!

మధ్యయుగాల భూస్వామ్య వ్యవస్థ పాదు కొల్పిన సామాజిక వీతులపైనా, భావన పరికరంపైనా అలోచన ధోరణులపైనా తిరుగుబాటుగా రూపొందిన "భావకకవిత్వాని"కి శ్రీ కృష్ణశాస్త్రి, ఒక ప్రత్యక్ష మూర్తీభావం. కనుకనే దీనిపై ప్రతి చర్యగా బాదనులూ, సనాతన తిరోగమన వాదులూ, పరప్రత్యయనే ఉద్యమించారు-శ్రీకృష్ణశాస్త్రినే కేంద్రబిందువుగా బాణిందారు. కువిమర్శల బందరాళ్లు ఆయనపైనే దొర్లిందారు. నిందించి, గేలిచేసి అవహాదులు ప్రదారంచేసి తమ వత్సం గడువుకొన్నారు. ఆ విధంగా తమ కడుపునింపుకుంటున్నామనుకున్నారే కాని, యీ అక్కిరాజు కొక్కిరాయిల్లూ, కాశీభట్ల తుళిరాలూ శ్రీకృష్ణశాస్త్రి కీర్తికి ధ్వజవాహకులమవుతున్న సత్యాన్ని గుర్తించలేకపోయారు.

సనాతనవాదులు శ్రీ కృష్ణశాస్త్రిపై అంతగా విరుచుకుపడడానికి ప్రధాన కారణాలు రెండు: శాస్త్రీయకవులు. ముఖ్యంగా శ్రీ కృష్ణశాస్త్రికి స్థిరపడిన కవితాభివ్యక్తి రీతులను తృణీకరించారు. కావ్యేతి వృత్తస్థీకరణలో వ్యక్తి స్వేచ్ఛకు మొదటిసారిగా శిష్ట సాహిత్యంలో ప్రాణప్రతిష్ఠ పల్చారు. అంతే కవితలో సంప్రదాయబాదానికి మారుగా ప్రయోగవాదాన్ని సనాతనత్వానికి మారుగా ఆధునికత్వాన్ని ప్రవేశపెట్టారు. ఈ కారణాలవల్లనే ఇటీవలి వైశ్యవాదులంతా ఒక్కుమ్మడిగా ప్రయోగ వాదులందరినీ 'అకవు'లని ఏకరువుపెడుతూ వచ్చారు. లలితపద ప్రయోగం ఒక్కటే కవిత్వంకాదని కృష్ణశాస్త్రిని నిందించారు.

శ్రీ కృష్ణశాస్త్రి: 'కన్యాశుల్కం'తో పాటు 1896లో జన్మించారు. అప్పుడప్పుడే విమర్శవాతావరణం అన్ని కోణాల నుంచీ వీచనారంభించాయి. ఆయన కవితాహృదయం పేదుకొన్న ప్రారంభయౌవనపు తొలిదశ 1916 ప్రాంతం. అప్పటికి శ్రీ వీరేశలింగం చితంతూద్వాహ మహోద్యమం స్థిరపడింది, సంఘసంస్కరణ పతాక నిర్విరోధంగా రెపరెపలాడుతోంది. మనుధర్మశాస్త్రంనాటి వర్ణాశ్రమ ధర్మాలపై గట్టిదెబ్బ తగిలింది. హేళ్యాధీనమైన ఆతరణకు స్వేచ్ఛలభించింది. బ్రాహ్మణేతర ప్రవాహంలో గుడిగోపురానికీ, మూర విశ్వాసాలకీ గిరాకీ తగ్గింది.

1920కి పూర్వం సాంఘిక రాజకీయాది పరిస్థితులలో కొంతకర్వ్యతా విమూఢత్వంవంటి చేరుకోకపోలేదు. మేధావి విద్యుక్త ధర్మమేమిటో నిర్ధారణ కాలేదింకా! ఈ సందిగ్ధావస్థ, కర్వ్యతా విమూఢత్వం శ్రీకృష్ణశాస్త్రి కవితాహృదయాన్ని సైతం కదిలించక పోలేదు.

ఆంగ్ల ప్రభువులపై ప్రభుభక్తి పరాయణత సర్వత్రా వ్యాపించివుంది. సామాజికంగా అస్వస్థస్థితి కొనసాగుతూనేవుంది. అందుకే ఈ కవి తన ప్రారంభయౌవనంలో ఈ రుకంటె అడివినే; మానవలోకం కంటె పన్నప్రకృతినే అధిక ఆకర్షణంతలుగా భావించారు. ఈ కవి లోకాన్ని, కాలాన్ని విడిచి పరాంతర సౌందర్యానికి వివశుడవ నారంభించారు. ప్రారంభ యౌవనంలో గార్హస్థ్యంకన్న వానప్రస్థమే ఈ కవికి వాంఛనీయ మనిపించింది.

శ్రీ కృష్ణశాస్త్రి ఒకమహోజ్వలతరంగం అక గొంతులో సైతం - ఒక విస్పష్ట ముద్రతో తన కంఠాన్ని భిన్నించిన విశిష్టమూర్తి. సొంతయానవీ. సొంతబాణీని సంతరించుకొని పేయోక కవిత్వ చరిత్రలో తనదైన రీతిని సాధించుకొన్న మహాకవి. తన వినూత్నకవితా స్వజనకు మృతపదాలు పనికిరావని గుర్తించిన క్రాంతదర్శి. ప్రాబంధికుల హీనభాషా పటాలోపాన్ని విసర్జించి, కొత్తనగిషిలో మాటలకు నూతన ఒజస్సు చేకూర్చి కవిత్వభావను విముక్తంచేశారు.

ఒక చారిత్రక పరిణామదశలో ఒక విశ్వలమార్గాన్ని నిర్దేశించిందాయన కవితావాణి. ఇదొక్కటేచాలు ఆయన విశిష్టమూర్తిమంతనానికి నివాళులెత్తడానికి!

ఒక ప్రత్యేక కవితావివ్యక్తిని ఒక స్వీయముద్రతో సాధించిన వారాయన. విశిష్టశైలిని, వ్యక్తి విశిష్టమైనరీతిని సంతరించుకొన్న కవితారచ సిద్ధులు శ్రీ కృష్ణశాస్త్రి. ఒక చిన్న దీపంతో ఒక పెద్ద కాంతిని ఉజ్వలింపచేసే శక్తిని, అంతి అంతి తెలుగువదాలు కాపాడింది, ఒక వినూత్నశిల్పవిన్యాసం ద్వారా సాధించుకొన్నారు.

మధ్యయుగాల రాచరికపు నీరస నుంచి, తెలుగు కావ్యభావను ఒక స్వేచ్ఛా జాతావరణంలోనికి సముద్ధరించారు. ప్రసంతఃనాగరిక భావుల స్థాయికి మన భావను ఉన్నతీకరించారు.

"పతిత పెట్లాడు; నేనెట్లు పక్షినాడు" అనే అతి లమువదాల పోహళింపులో అలము భావనాప్రాణాన్ని మనాయాసంగా సాధింతగలరాయన. తెలుగువదాలతో కట్టిన వరళనమాసాలవ్వారా స్వాధు మురళినాదాన్ని ఉరలించి హృదయ తంత్రులను అలోకగా మీటింతగల శక్తిశాలి కృష్ణశాస్త్రి).

ఆయన కవితారంగంలోనికి ప్రవేశించక పూర్వం సనతనడకనో, పీఠనడకనో అలవడ్డుతున్న తెలుగు కవితా వాగ్దేవికి ఇరవైయవ శతాబ్ది కనుపైన కలికి తురాయిని కీలించిన ప్రాతః స్మరణీయులు కృష్ణశాస్త్రిగారే! వారి కవితా వాక్కుదురికి తెలుగుకవిత పునరుజ్జ్వలమైంది. వేయి గుర్రాల జవవత్త్వాలందుకోగలిగింది. ఒక్క ఉదటున ముందంజ వేయ నారంభించింది. మధ్యయుగాల భూస్వామ్య వ్యవస్థా ప్రతిబింబంగా సాగిన ప్రబంధ కవితపై సంపూర్ణ విప్లవాన్ని సాధించిన గురజాడ మహాకవికి శక్తి వంతమైన వారసత్వాన్ని పుణికి పుచ్చుకొన్నది. కృష్ణశాస్త్రిగారే! అట్టి తిరుగుబాటుకు ప్రతీకగా వర్ధిల్లిన భావకవితా తరంగిణికి కృష్ణశాస్త్రి. కేంద్రబిందువు. అంచేతనే ఆయన పేరిందిన భావ కవిత్వమేగాక భావి కవితా స్వరూపం సైతం కేంద్రీకృతమైందనడం చారిత్రక సత్యం! కర్దుడులేని భారతాన్ని ఊహించగలమేతో కాని, కృష్ణశాస్త్రి. లేని నవ్యకవిత్వ అస్తిత్వాన్ని ఊహించలేము.

అలనాడయాన. 'ఆకులో ఆకుగా మారి అడవిలో అగిపోవా'లను కున్నారు. అలా అగిపోవడం పర్వతాల నిర్మించుకుని వానప్రస్థాశ్రమం స్వీకరించి తపస్సు చేసుకుందుకు కాదు. గలగలపుంటూ పీచే చిరుగాలిలో కెరటం కావడానికి! జలజలమని పారే సెలయేటిలోని కెరటపు తేట కావడానికి! పగడాల చిగురాకు తెరవాటులో తేటిగా హాయిగా బ్రతికడానికి!

కాని జీవితయాథార్థ్యం అలాబ్రతకనివ్వలేదు. "క్రౌర్య కౌటిల్య కల్పిత కఠిన దాస్య శృంఖలాలు" గల గల మ్రోగిస్తున్నాయి. తన యథేచ్ఛకేవో కనిపించని అవరోధాలు కలిగిస్తున్నాయి. ఈ ఆత్మ చైతన్య కవి దర్శనను మార్చింది. కనుకనే "జగమువిండ స్వేచ్ఛాగాన ఝరులు" వింపడానికి ఉద్యుక్తులయ్యారు శ్రీ కృష్ణశాస్త్రి. తెలుగు కవితా చరిత్రలో మహోజ్జ్వల ఘట్టాన్ని ఆవిష్కరించి చిరతర దీపాల నెలయించారు.

అదే శ్రీ కృష్ణశాస్త్రి. కవితా చైతన్యంలోని విశిష్టమూర్తి! ఆ మహామూర్తికేయీజాతిస్వర్గోత్సవానందంతో కృతజ్ఞాంజలి ఘటిస్తోంది!

బలి

(శివ పేజీ తరువాయి)

ఆకతో కంట్రాక్టరు రాజసత్వంగూరి చెప్పడానికి పొతుందితను. ఆకలిని లెక్క చేయకుండా నడక సాగిస్తుంది కాంతమ్మ.

అదే ఇంజనీరుగారి మేడ. చుట్టు పూంతోట. ఆ తోట మధ్యన దీపస్థంభం. కోడి మాంసం వెంపుతున్న వాసన ఆ చుట్టు నిండిపోయింది. ఒక్కసారి కడుపులో ఎవరో చేయి పెట్టినట్టయింది. ప్రేవులు చిత్రంగా కదిలాయి.

"ఏటీ కావలి, ఎటెళ్తున్నావ్" అనే జవాను ప్రశ్నకు త్వరగారాక" బాబుగారి దగ్గరికి" అంది.

జవాను నవ్వాడు. "పర్వాలేదు బల్లి, చెప్పకుండా అలా వెడుతుంటె ఎవరో అనుకున్నా పో" అన్నాడు. కాంతమ్మను అనుసరిస్తూ జవానుకూడా నడుస్తున్నాడు.

"దే బల్లెమ్మ బాబుగారి గదిలోని శెళ్ళు" అంటు ఒక్కత్రోవు తోసి తలవుడు మూసేశాడు.

ఎదురుగా ఉన్న దృశ్యం చూసి స్తంభించిపోయింది. కంట్రాక్టర్ నడుము విస్కి క్రాగుతున్నాడు. విస్కి వాసనతో గదంతా నిండిపోయింది.

"రావే, అట్టా చూస్తున్నావ్, ఓహో ఇంజనీరుగారా, లేదు నేను. న్నారా!" అంటా ఆమెను సమీపించి ఒక్క ఆంగలో స్వాధీన బడుతున్నారు.

ఆకలి తాళలేక ఆమె శరీరం బాధపడుంది.

కామానికి మనలి నెత్తురు ఉరకలేస్తుంది.

* * *

ఉదయం అయింది.

ఊళ్ళో వు కాకుపుట్టింది. కాంతమ్మ పాడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది, ఎవరి నోట విన్నా ఇదే మాట. అసలు విషయం ఎవరికీ తెలియదు.

పస్ట్ పేజ్

(4వ పేజీ తరువాయి)

నటించి, రాజా టిక్కట్‌ను తన టిక్కట్లతోకలిపి తన వద్ద నున్న పేరొక టికట్‌ను రాజాకిస్తూ ఎంతో సానుభూతి నొలకబోశాడు. అంతే కాకుండా, యిలా టిక్కట్లు కొనేకన్నా అదేడబ్బుతో యింకొంపూట గడుపుకోమని ఉచిత సలహా సందించాడు.

ఆ యువకుడు టిక్కట్లు మార్చడాన్ని రాజా గమనించలేదు. ఇచ్చిన టిక్కట్ సందుకొని దిగులుగా రోడ్డు కడ్డంగా నడవసాగాడు. ఎన్నో ఆశలతో నతమవుతున్నా రాజాను ప్రక్కనుండి వేగంగా వస్తున్న జాలీ హారన్ వినబడలేదు. జాలీ రాజాను దాటి కొంత దూరంలో కీచుమంటూ ఆగింది. రోడ్డంతా రక్తంతోనిండింది.

రక్తంతో నిండిన రాజా శరీరం మూసిన ఆ యువకుడి కళ్ళు మిలమిల మెరిశాయి. అందరితోపాటు తానూ అయ్యోపాపం అన్నాడు. ప్రక్కనున్న పెద్ద ఘనిషితో కబుర్లాడుతూ జనం రోడ్డు దాటుతూ అటూ ఇటూ చూడకుండా పోయే కాలం కాకపోతే, అన్నాడు.

ఈ సందడిలో ఎగిరిపోయిన రాజా చేతిలోని లాటరీటిక్కట్ తన కన్నీ తెలిసినట్టుగా నవ్వుకోసాగింది. ప్రక్కనేవున్న హోటల్ రేడియోలో మంచిపాట గానం వినబడుతోంది...

కూలి డబ్బుతో లాటరీ టిక్కట్
కొనిదురాశ జీవులకు
ఎవరో రోడుపస్తారని, ఎదో మేలు
జేస్తారని
ఎదురుచూసి మోస పోకుమా!

పగతి పథంలో మన దేశం

అసమానతలు తగ్గించడానికి కృషి

ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రు. 8,000 లకు పెంచారు. (ఇంతక్రితం ఇది రు. 6,000 ఉండేది); పన్ను చెల్లించే 7 లక్షలమందికి దీనవలన లాభం చేకూరింది. కొత్తగా పన్ను చెల్లించవలసిన వారిని కనిపెట్టారు; ఆదాయం పన్ను చెల్లించవలసిందిగా నిరుడు 1.33 లక్షల మందికి నోటీసులు పంపారు

ఈనాడు, వ్యక్తిగతంగా పొదుపుచేసేందుకుచాల ప్రోత్సాహం లభిస్తోంది. (సాలుకు రు. 4,000 దాకా పొదుపుమొత్తాలమీద పన్ను ఉండదు) ప్రభుత్వాన్ని మోసం చేయాలనుకునే వారు శిక్షకు గురవుతారు.

దృఢ సంకల్పంతో కష్టించి పనిచేస్తే నిలబడ గలుగుతాం.

davp 75/696